సాక్షి
పల్నాడు

ఆదివారం । 1 । అక్టోబర్ । 2023



లక్ష్మీ నృసింహస్వామి ఆదాయం

మంగళగిరి : శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారికి రూ. 45,21,877 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ అన్నపురెడ్డి రామకోటిరెడ్డి శనివారం తెలిపారు.



కోటయ్య హుండీ ఆదాయం ..

నరసరావుపేట రూరల్: కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారికి హుండీల ద్వారా రూ.51,43,869లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ జి. శ్రీనివాసరెడ్డి తెలిపారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 524.90 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 1,800 క్యూసెక్కులు విడుదలవుతోంది.

న్యూస్‌రీల్

పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

గుంటూరు రూరల్: నల్లపాడులోని ఎమ్‌బీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలలో డిప్లమో కోర్సులకు మొదటి సంవత్సరం ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి. శేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేదీన ఉదయం 9–30 గంటలకు కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయన్నారు. పాలిసెట్–2023లో అర్హత సాధించినా, సాధించకపోయినా ఆసక్తిగల విద్యార్థులు తమ పదవ తరగతి మార్కుల జాబితా, టీసీ, స్టడీ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, రూ.5,800 ఫీజు చెల్లించి అడ్మిషన్స్ పొందవచ్చని తెలిపారు.

గణనాథుని లడ్డూ రూ.8,11,111



గుంటూరు రూరల్: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని నగర శివారుల్లోని ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేజ్–2 శ్రీరాంనగర్ 11వ లైనులో గణనాథునికి ప్రత్యేక మండపం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి లడ్డూ ప్రసాదం విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో వేలం నిర్వహించగా నగరాలు డివిజన్ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆరిక శ్రీనివాసరెడ్డి, చల్లా బసివిరెడ్డి, మున్నంగి సాయిసుందర్‌రెడ్డి, పొన్నపాటి శ్రీకాంత్‌రెడ్డిలు 8,11,111 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి ప్రసాదం లడ్డూతో ఊరేగింపుగా భక్తుని ఇంటికి చేర్చారు. అనతరం స్వామి నిమజ్జనోత్సవాన్ని ఘనంగా చేశారు.

126 కేజీల శివలింగాకార లడ్డూ



అద్దంకి రూరల్: వినాయక పందిరిలో ప్రసాదంగా ఉంచేందుకు అద్దంకిలోని నవయుగ స్వీట్ షాప్ యజమానులు వెంగళరావు, హనుమాన్ సిబ్బంది 126 కేజీల శివలింగాకారంలో లడ్డూను తయారు చేశారు. కాజు, బాదం, డ్రై ఫ్రూట్స్ ఉపయోగించి మూడు అడుగుల ఎత్తులో ఆకర్షణీయంగా తయారు చేశారు.

రేపు తెనాలిలో త్రోబాల్ రాష్ట్ర జట్ల ఎంపిక

తెనాలి: ఆంధ్రప్రదేశ్ పురుషులు మహిళల త్రోబాల్ జట్ల ఎంపిక అక్టోబరు 2వ తేదీన తెనాలిలో జరగనుంది. ఇక్కడి బుర్రిపాలెం రోడ్డులోని శ్రీవివేకానంద సెంట్రల్ స్కూల్ క్రీడామైదానంలో ఉదయం 10 గంటలకు జట్ల ఎంపిక జరుగుతుందని త్రోబాల్ అసోసియేషన్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎంపికైన జట్లు అక్టోబరు 22, 23, 24 తేదీల్లో ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న జాతీయ పోటీల్లో పాల్గొంటాయని వివరించారు.

2న పోలీస్ స్పందన రద్దు

నగరంపాలెం: ఈనెల 2న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలో జరగాల్సిన స్పందనను తాత్కాలికంగా రద్దు చేసినట్లు కార్యాలయం నుంచి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు గమనించాలన్నారు.

అందరి రక్ష.. ఆరోగ్య సురక్ష

- నాణ్యమైన వైద్యం.. జగనన్న సంకల్పం
- ఐదు దశల్లో పకడ్బందీగా కార్యక్రమం అమలు
- నాలుగో దశలో భాగంగా వైద్య శిబిరాలు
- రూ.16వేల కోట్లకు పైగా నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల నిర్మాణం
- ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా 69 లక్షల కుటుంబాలకు వైద్యం
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- చిలకలూరిపేట ఏరియా ఆస్పత్రిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం ప్రారంభం

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఎంతో మేలు



మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని, వేదికపై కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జె.నివాస్, కలెక్టర్ శివశంకర్



వృద్ధురాలికి కేస్ షీట్ అందజేస్తున్న మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: ఇంటింటికీ వైద్యాన్ని అత్యంత సులువుగా అందించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు ముందుకు వేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని ఏరియా ఆసుపత్రిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శనివారం మంత్రి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ వైద్య శిబిరాలు ప్రారంభమైన నేపథ్యంలో మంత్రి విడదల రజిని చిలకలూరిపేట నుంచి తొలి శిబిరాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్యఆరోగ్య రంగంలో సీఎం జగనన్న గొప్ప సంస్కరణలు చేపడుతున్నారని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు నిరంతరం పరితపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని తెలిపారు. ప్రతి గడపకూ వెళ్లి, ప్రతి వ్యక్తికి నాణ్యమైన వైద్యాన్ని అందించటమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

ఐదు దశల్లో కార్యక్రమం...

ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఐదు దశల్లో చేపడుతున్నామని మంత్రి తెలిపారు. తొలిదశలో భాగంగా వలంటీర్లు, ఏఎస్ఎంలు ఇంటింటికీ వచ్చి కార్యక్రమం గురించి అవగాహన కల్పించారని చెప్పారు. అదేరోజు ఆరోగ్యశ్రీ సిటిజన్ యాప్‌తో పాటు, ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాల గురించి కూడా ప్రజలందరికీ తెలిపారని వెల్లడించారు. కార్యక్రమం రెండోదశలో భాగంగా ఏఎస్ఎంలు, సీహెచ్‌ఓలు నేరుగా ప్రజల ఇళ్లకే వెళ్లి ఆరోగ్య వివరాలు తెలుసుకొని నమోదు చేశారని, అవసరమైనవారికి పరీక్షలు కూడా చేశారని తెలిపారు. మూడో దశలో భాగంగా వైద్యం అవసరమైన వారందరికీ వలంటీర్లు ఇళ్లకే వెళ్లి టోకెన్లు అందజేశారని, వారి మెడికల్ రిపోర్టులు సిద్ధం చేసి ఉంచారని పేర్కొన్నారు. గ్రామాల్లోనే వైద్య శిబిరాలు జరిగే తేదీలు, ఇతర వివరాలను ప్రజలకు వలంటీర్లు మూడో దశలో వెల్లడించారని పేర్కొన్నారు. నాల్గో దశలో భాగంగా వైద్య శిబిరాలు నేటి నుంచి నిర్వహిస్తున్నామని తెలిపారు. చివరిదైన ఐదో దశలో మెరుగైన వైద్యం కోసం హెల్త్ క్యాంపులలో డాక్టర్లు సిఫారసు చేసిన రోగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో చేర్చి అవసరమైన వైద్యం అందేలా చూస్తారని వివరించారు.

వైద్య ఆరోగ్యరంగం బలోపేతానికి ఎన్నో చర్యలు...

వైద్య ఆరోగ్యరంగాన్ని బలోపేతం చేయడానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో చర్యలు తీసుకున్నారని మంత్రి విడదల రజిని తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలను 1059 ప్రొసీజర్ల నుంచి 3257 ప్రొసీజర్లకు జగనన్న పెంచారని తెలిపారు. రాష్ట్రంలోని 90శాతం కుటుంబాలు ఆరోగ్యశ్రీ కింద వైద్య సేవలు పొందుతున్నాయంటే అందుకు కారణం జగనన్న సంకల్పమే అని వెల్లడించారు. ఆరోగ్య ఆసరా, ఫ్యామిలీ డాక్టర్ లాంటి వినూత్న కార్యక్రమాలను జగనన్న రాష్ట్రంలో అమలు చేస్తున్నారని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానం ద్వారా ఇప్పటివరకు 2.3 కోట్ల ఓపీ సేవలు అందించామని చెప్పారు. 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మిస్తున్న ఘనత కూడా ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. రూ. 8,500 కోట్ల ఖర్చుతో రాష్ట్రవ్యాప్తంగా 17 వైద్య కళాశాలలు నిర్మిస్తున్నామని, వీటిలో ఐదు ప్రభుత్వ వైద్యశాలల్లో ఈ ఏడాది నుంచి అడ్మిషన్లు కూడా మొదలయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రకాల ఆసుపత్రులను ఏకంగా రూ. 16 వేల కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు చేరువ చేస్తే... జగనన్న కార్పొరేట్ వైద్యాన్ని ప్రజల ఇంటి ముందుకు తీసుకువచ్చారని చెప్పారు. కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్, ఆరోగ్య శ్రీ సీఈఓ ఎంఎన్ హరేందిర ప్రసాద్, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, అసిస్టెంట్ కలెక్టర్ ఎంఆర్ కల్పశ్రీ, డీఎంహెచ్‌ఓ డాక్టర్ రవికుమార్, డీసీహెచ్ఎస్ డాక్టర్ బీవీ రంగారావు, ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ కేవీ లక్ష్మీకుమారి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొన్నారు.

స్పెషలిస్టు వైద్యులతో వైద్యం ...

ఈ వైద్య శిబిరాలకు స్పెషలిస్టు వైద్యులు హాజరవుతారని మంత్రి తెలిపారు. ఇద్దరు పీహెచ్‌సీ వైద్యులు, ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్ల సహాయంతో శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక వైద్యం అవసరమైన రోగులను ఈ శిబిరాల నుంచి నేరుగా పెద్ద ఆసుపత్రులకు సిఫారసు చేస్తారని, ఐదో దశలో భాగంగా వీరికి చికిత్స కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 14 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నారని, 172 రకాల మందులను ఉచితంగా అందజేస్తున్నారని చెప్పారు. ఏకంగా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 2.73 కోట్ల టెస్టులు చేశామని తెలిపారు. 69 లక్షల కుటుంబాలను కలసి వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు.

వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా టీటీకే రెడ్డి



గుంటూరు మెడికల్: గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ తేలుకుట్ల త్రిపురాంతకేశ్వర రెడ్డి శనివారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కుసుమ జీవన్ ప్రదీప్ ఉద్యోగ విరమణ చేయడంతో టీటీకే రెడ్డిని ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ డీఎంఈ కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ టీటీకే రెడ్డి ప్రస్తుతం వైద్య కళాశాల ఫోరెన్సిక్ వైద్య విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు. గుంటూరు వైద్య కళాశాలలో 1981లో ఎంబీబీఎస్, 1993లో పీజీ వైద్య విద్యను ఆయన పూర్తి చేశారు. తిరుపతి ఎస్వీ మెడికల్ కాలేజీలో 1997లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధుల్లో చేరి ప్రభుత్వ సర్వీసులోకి ప్రవేశించారు. అనంతరం గుంటూరు వైద్య కళాశాలకు బదిలీ అయి 2003లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, 2008లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. గుంటూరు వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా 2020 నుంచి 2022 వరకు పనిచేశారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ టీటీకే రెడ్డిని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ ఉమాజ్యోతి, పలువురు కార్యాలయ ఉద్యోగులు, వైద్యులు, తదితరులు అభినందించారు.

సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 3800 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. హై లెవల్ కాలువకు 206 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్‌కు 1001 క్యూసెక్కులు, తూర్పు కెనాల్‌కు 550 క్యూసెక్కులు, పశ్చిమ కెనాల్‌కు 120 క్యూసెక్కులు, నిజాంపట్నం కాలువకు 280 క్యూసెక్కులు, కొమ్మమూరు కాల్వకు 760 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు.

ప్రజలందరి శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు



జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న మంత్రి అంబటి రాంబాబు

గోళ్ళపాడు(ముప్పాళ్ళ): ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ధ్యేయంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టారని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. మండలంలోని గోళ్లపాడు గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ఆరోగ్యంపై అశ్రద్ధ వహించి తీవ్ర అనారోగ్యానికి గురైనవారిని గుర్తించి వారికి వైద్య సేవలందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే అన్నారు. ప్రతి ఒక్కరికీ ఇంటివద్దకే మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఆమేర వైద్య సేవలను అందించే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం దేశంలోనే ఎక్కడా లేదన్నారు. నియోజవర్గంలోని 75 గ్రామ సచివాలయాల పరిధిలో ఈ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. గ్రామంలో జరుగుతున్న వైద్య శిబిరాన్ని వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్, పల్నాడు జిల్లా జేఏఎస్ ప్రత్యేకాధికారి డాక్టర్ కె.అర్జునరావు పరిశీలించారు. మాజీ శాసన సభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ ఎం.భవానిశంకర్, ఎంపీడీఓ పి.పుట్టారెడ్డి, సర్పంచ్ గోపు అప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్ ప్రకారం నిర్మాణాలు

జేఎన్‌టీయూ–ఎన్ నిర్మాణ ప్రగతిపై ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి సమీక్ష



ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షిస్తున్న ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేటరూరల్: షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ నెలకు జేఎన్‌టీయూ నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల భవన నిర్మాణాలను పూర్తిచేయాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి సూచించారు. కాకాని వద్ద నిర్మాణంలో ఉన్న జేఎన్‌టీయూఎన్ ఇంజనీరింగ్ కళాశాల భవనాలను ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జేఎన్‌టీయూ కాకినాడ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజులు శనివారం సందర్శించారు. అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించారు. హాస్టల్ భవనాలు, రోడ్లు, డ్రెయిన్‌లు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో మెకానికల్, ఈసీఈ, ఎలక్ట్రికల్ ల్యాబ్‌లను ప్రారంభించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజులు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.

అత్యుత్తమ నైపుణ్యాలతో ఉన్నతస్థాయికి..

అత్యుత్తమ నైపుణ్యాలు, దృఢనిశ్చయంతో విద్యార్థులు తాము ఎంచుకున్న రంగంలో అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి తెలిపారు. నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన 26వ ఓరియంటేషన్ డే, గ్రాడ్యుయేషన్ డేల్లో ఆయన పాల్గొన్నారు. కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకటకోటేశ్వరరావు, మిట్టపల్లి చక్రవర్తి, కార్యదర్శి, పొడా వైస్ ఛైర్మన్ మిట్టపల్లి రమేష్‌బాబు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో స్వచ్ఛత హీ సేవ



జిల్లా న్యాయమూర్తి పార్థసారథి ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛత కార్యక్రమం

గుంటూరు లీగల్: న్యాయమూర్తులు, న్యాయశాఖ సిబ్బంది, న్యాయవాదులు, గుమస్తాలు కోర్టులో స్వచ్ఛత హీ సేవకు శనివారం జయహో పలికారు. కోర్టు ప్రాంగణంలోని అణువు అణువుని శుభ్రం చేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి మొబైల్ కోర్టు నుంచి కొత్త బిల్డింగ్‌లోని ప్రతి కోర్టుని ప్రత్యక్షంగా పరిశీలించారు. కోర్టు ప్రాంగణంలో అపరిశుభ్రంగా ఉన్న చెత్తాచెదారాన్ని న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు తొలగించగా, కోర్టు సిబ్బంది వారి పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకున్నారు. మొబైల్ కోర్టు న్యాయమూర్తి జి.స్రవంతి ఆధ్వర్యంలో సిబ్బంది కోర్టు పరిసర ప్రాంతాల్లోని పిచ్చిమొక్కలను తొలగించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వినియోగదారుల కమిషన్ పరిసర ప్రాంతాల్లో దట్టంగా పెరిగిన పిచ్చిచెట్ల కొమ్మలను పీడీజే పార్థసారథి ఆధ్వర్యంలో ఆయా కార్యాలయ సిబ్బంది, న్యాయవాదులు తొలగించారు. గవర్నమెంట్ ప్లీడర్ పోకల వెంకటేశ్వరరావు కార్యాలయం వెనుక ఉన్న పిచ్చి మొక్కలను ఆయన ఆధ్వర్యంలో న్యాయవాదులు తొలగించారు. జిల్లా, సీనియర్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు, కాపీ సెక్షన్, రికార్డ్ రూంలను ఆయా కార్యాలయాల సిబ్బంది శుభ్రం చేసుకుని స్వచ్ఛతకు జయహో పలికారు. కార్యక్రమంలో ఒకటో అదనపు జిల్లా జడ్జి సీహెచ్ రాజగోపాలరావు, గుంటూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేవీకే సురేష్, బార్ కౌన్సిల్ సభ్యుడు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

వైవిధ్య ప్రాజెక్టులతో సిద్ధం కావాలి

గుంటూరు డీవైఈఓ పి.వెంకటేశ్వరరావు



సైన్స్ కాంగ్రెస్ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న డీవైఈఓ వెంకటేశ్వరరావు, తదితరులు

గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లాస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు వైవిధ్యమైన ప్రాజెక్టు నివేదికలతో విద్యార్థులను సిద్ధం చేయాలని గుంటూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి పి.వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులను ఆదేశించారు. శనివారం పాత బస్టాండ్ సెంటర్లోని జిల్లా పరీక్షా భవన్‌లో 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ నిర్వహణపై జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో డీవైఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రధానాంశంగా ఉన్న 'ఆరోగ్యం, సంక్షేమం కోసం పర్యావరణ వ్యవస్థను అర్థం చేసుకోవడం'పై విద్యార్థులచే ప్రాజెక్టులకు సిద్ధం చేయించాలని పేర్కొన్నారు. సంబంధిత ప్రాజెక్టులను అక్టోబరు చివరి వారంలో జరిగే జిల్లాస్థాయి సైన్స్ కాంగ్రెస్‌కు ప్రతి పాఠశాల నుంచి ప్రదర్శించే విధంగా హెచ్ఎంలు, సైన్స్ ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని సూచించారు. జిల్లాస్థాయి ప్రదర్శనలో ప్రతిభ చాటడం ద్వారా రాష్ట్రస్థాయికి సైతం ఎంపికయ్యే విధంగా సమగ్రమైన ప్రాజెక్టులను రూపొందించాలని ఆదేశించారు. అప్‌కాస్ట్ జిల్లా కో–ఆర్డినేటర్ షేక్ గౌసుల్ మీరా, జిల్లా సైన్స్ అధికారి ఎ.రవికుమార్, అకడమిక్ కో–ఆర్డినేటర్ ఎం.అప్పారావు, ఎస్‌సీఈఆర్‌టీ ఫ్యాకల్టీ డేవిడ్, గౌస్, పల్నాడు జిల్లా అకడమిక్ కో–ఆర్డినేటర్ సీతారామయ్య, రిసోర్స్ పర్సన్ డి.శివశంకరరావు సైన్స్ ఉపాధ్యాయులకు ప్రాజెక్టు నిర్వహించే విధానంపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సీహెచ్ వీరప్పయ్య ప్రాజెక్టులు సమర్పించే విధానంపై ఉపాధ్యాయులకు శిక్షణ కల్పించారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

దాచేపల్లి: రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం జరిగింది. నడికుడి రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలపై 30 సంవత్సరాల వయస్సున్న యువకుడి మృతదేహాన్ని ట్రాక్‌మన్, స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. యువకుడు రైలు కింద పడటంతో తల మొండెం వేరు అయ్యింది. సంఘటన స్థలాన్ని జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ సునీల్‌కుమార్ పరిశీలన చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మృతుడి వివరాలు తెలిస్తే 9440309859 నంబర్‌కు సమాచారం అందజేయాలని కోరారు.

వాసవీ అమ్మవారి ఆలయంలో వెండి ఆభరణాల చోరీ


ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రామాంజనేయులు

కారెంపూడి: కారెంపూడి పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం రాత్రి చోరీ జరిగింది. ఆలయ ప్రధాన ద్వారం తాళం పగుల గొట్టి తర్వాత అమ్మవారి ఆలయ తలుపు తాళం కూడా పగుల గొట్టి చోరీకి పాల్పడ్డారు. సుమారు రూ.1.10 లక్షల విలువైన వెండి వస్తువులు చోరీ అయినట్లు గుర్తించామని దేవాలయ కమిటీ అధ్యక్షుడు చీతిరాల కోటేశ్వరరావు తెలిపారు. అమ్మవారి కాసుల పేరు(వెండితో చేసి పైన గోల్డ్ కవరింగ్ చేసింది), తలంబ్రాల వెండి పూజా గిన్నె, వెండి చెంబు, వగైరా వెండి వస్తువులు సుమారు కిలో 200 గ్రాముల దాకా అపహరించారని, వాటితోపాటు బంగారం అనుకుని అమ్మవారి దివ్య హస్తం, పాదం ఇత్తడితో చేసినవి కూడా దొంగలు అపహరించారని తెలుస్తోంది. ప్రత్యేక పూజల సమయంలోనే అమ్మవారి విలువైన బంగారు నగలు, వెండి వస్తువులు ఉంచుతామని, అవి ఆలయంలో లేకపోవడంతో భారీ నష్టం తప్పిందని ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు. ఘటనా స్థలాన్ని ఉదయాన్నే సీఐ జయకుమార్, ఎస్ఐ రామంజనేయులు పరిశీలించారు. ఏడుగురు సభ్యులతో కూడిన క్లూస్ టీం వివరాలు సేకరించింది. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గుడి ప్రధాన ద్వారం తాళం పగుల గొట్టి ఆ తర్వాత దొంగలు తీసుకొచ్చిన తాళం లోపల వైపు వేసి చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.

ఓ SBI భారతీయ స్టేట్ బ్యాంక్
చిలకలూరిపేట బ్రాంచ్, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా.

స్వాధీనత ప్రకటన APPENDIX IV
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో [illegible] సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్, చిలకలూరిపేట బ్రాంచ్, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా** [illegible] తేది.04.07.2023 నాటికి **HTL A/c. 38316423597** కు **రూ.14,71,325/-(అక్షరాల పద్నాలుగు లక్షల డెబ్బై ఒక్క వేల మూడు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు [illegible] రుణగ్రహీత : శ్రీ దేవిశెట్టి నరసింహారావు, తండ్రి : రామకోటయ్య, డోర్ నెం.1-1348/1, [illegible], చిలకలూరిపేట, పల్నాడు జిల్లా [illegible] తేది.04.07.2023న డిమాండ్ నోటీసు జారీచేసినారు. (సదరు డిమాండ్ నోటీసును తేది: 22.07.2023న సాక్షి & డెక్కన్ క్రానికల్ దినపత్రికలలో ప్రచురించినారు)

[illegible] సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ [illegible] తేది **25.09.2023** న [illegible] స్వాధీనం చేసుకున్నారు.

[illegible] తేది.04.07.2023 నాటికి రూ.14,71,325/- (అక్షరాల పద్నాలుగు లక్షల డెబ్బై ఒక్క వేల మూడు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) [illegible] **భారతీయ స్టేట్ బ్యాంక్, చిలకలూరిపేట బ్రాంచ్, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా** వారి [illegible].

[illegible] సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని [illegible]

స్థిరాస్తి వివరములు

పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో, [illegible] డోర్ నెం.1-1248 [illegible] 72 చ.గజాలు లేదా 60.98 [illegible] 7247/2017, తేది: 14.12.2017 [illegible] శ్రీ దేవిశెట్టి నరసింహారావు, తండ్రి : రామకోటయ్య గారికి చెందినది.

హద్దులు : [illegible] 11'.10 ½" [illegible] 55'.00", [illegible] 10 ½'.00", [illegible] 55'.00".

తేది: 25.09.2023 సం/- అధీకృత అధికారి
స్థలం: చిలకలూరిపేట భారతీయ స్టేట్ బ్యాంక్

గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకంపై దృష్టి సారించాలి

- కోటి రూపాయల ప్రాజెక్ట్‌కు రూ.50లక్షల సబ్సిడీ
- పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జాతీయ పశుసంపద మిషన్
- సదస్సులో జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్



మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, చైర్మన్ సాయిమార్కొండారెడ్డి, అధికారులు

నరసరావుపేట: గొర్రెలు, మేకలు శాస్త్రీయ నిర్వహణ, పందుల పెంపకం, పౌల్ట్రీ ఫామ్ నిర్వహణ వంటి కీలకమైన అంశాలపై రైతులు దృష్టి సారించి స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం టౌన్‌హాలులో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పెంపకందారులకు జాతీయ పశుసంపద మిషన్‌పై జిల్లాస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ రూ.కోటి అంచనా వేసిన ప్రాజెక్టుకు రూ.50లక్షల సబ్సిడీ అందించడం ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకావాలని కోరారు. జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, గొర్రెల పెంపకందారుల సహకార సంఘం చైర్మన్ బూడిద సైదులు మాట్లాడుతూ జంతువుల ఉత్పాదకతను పెంచడం, మాంసం, గుడ్లు, మేక పాలు, ఉన్ని, మేత ఉత్పత్తిని మెరుగుపరచడం ద్వారా చాలా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. దీని ద్వారా వ్యక్తిగత ఆర్థిక శక్తిని పెంచుకోవచ్చునని తెలియజేశారు. కోటి రూపాయల ఈ పథకాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.కాంతారావు, డిప్యూటీ డైరెక్టర్ పి.రామారావు, డివిజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్.నరసింహులు మాట్లాడుతూ ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు సన్న జీవాల పెంపకం, పౌల్ట్రీ, పందుల పెంపకం, పశుగ్రాసం రంగాలలో వ్యవస్థాపకతను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అవగాహన సదస్సుకు 700 మంది పశువుల పెంపకందారులు హాజరయ్యారు.

ప్రజలందరి ఆరోగ్య బాధ్యత ప్రభుత్వానిదే

- బాబాపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహణ
- ప్రారంభించిన జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎమ్మెల్యే గోపిరెడ్డి
- పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్


ఆరోగ్య సురక్ష గుర్తింపు కార్డులు అందజేస్తున్న జేసీ శ్యామ్‌ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజలందరి ఆరోగ్య బాధ్యత ప్రభుత్వం తీసుకొందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బాబాపేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో శనివారం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును వారు ప్రారంభించారు. రోగుల కోసం ఏర్పాటుచేసిన రిజిస్ట్రేషన్, డేటా ఎంట్రీ, రక్తపరీక్షల స్టాళ్లను పరిశీలించారు. శిబిరానికి హాజరైన ప్రజల ఆధార్‌కార్డు ఆధారంగా ఆరోగ్య సిబ్బంది పేర్లు నమోదుచేసుకొని బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. పిడియాట్రిక్ డాక్టర్ నాగేశ్వరరావు, గైనకాలజిస్టు డాక్టర్ కోటేశ్వరి, డాక్టర్ ఆశాలతలు రోగులను పరీక్షించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వార్డు, పల్లెల్లో ఆయా పీహెచ్‌సీల పరిధిలో 45రోజులపాటు క్యాంపులు నిర్వహించటం జరుగుతుందన్నారు. సొంత కుటుంబ సభ్యుల మాదిరిగా రోగులను చూసుకొని వారికి వైద్య సౌకర్యం అందించటం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహించి అవసరమైతే ప్రభుత్వ ఏరియా హాస్పిటళ్లు, ఆరోగ్యశ్రీ హాస్పిటళ్లకు పంపిస్తారన్నారు. క్యాంపులో అవసరమైన వారికి ఏడు పరీక్షలు, 107రకాల మందులు ఉచితంగా అందజేసేందుకు సిద్ధం చేశారన్నారు. ప్రతి ఒక్కరి రిపోర్టు ప్రభుత్వం వద్ద ఉంటుందని, వారికి పూర్తిగా వైద్యం లభించేంతవరకు హామీ తీసుకుంటుందన్నారు. క్యాంపును జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సందర్శించారు. రోగులతో మాట్లాడారు. సీడీపీవో ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో రోగుల కోసం బలవర్ధకమైన పదార్థాలతో డ్వాక్రా మహిళలు ఏర్పాటుచేసిన వంటకాల స్టాల్‌ను పరిశీలించి అభినందించారు. ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహన్, పీహెచ్‌సీ వైద్యులు హర్షవర్ధనరెడ్డి, ప్రత్యేక ఆఫీసర్‌గా వ్యవహరించిన జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ నాగ శ్రీనివాస్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బి.గీతాంజలి, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషా బేగం ఖాజావలి, స్వచ్ఛాంధ్ర, మాదిగ కార్పొరేషన్ల డైరెక్టర్లు ఎస్.సుజాతాపాల్, కందుల ఎజ్రా, నాయకులు మల్లెల అశోక్, జి.అచ్యుతరావు, కాకుమాను సదాశివరెడ్డి, చల్లగుండ్ల సతీష్, షేక్ కరిముల్లా, మద్దిరెడ్డి నరసింహారెడ్డి, షేక్ మస్తాన్‌వలి, గేరా ధర్మారావు, సయ్యద్ ఫాతిమా, వీఎస్పీ సాంబశివరావు, ఎస్.సురేంద్ర పాల్గొన్నారు.

ఈ-పంట నమోదులో ఈకేవైసీ చేయించుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి మురళీ


కొండకావూరు ఆర్‌బికేలో రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి మురళీ

నరసరావుపేటరూరల్: ఈ-పంట నమోదు చేసిన రైతులు తప్పనిసరిగా ఈకైవేసీ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళీ తెలిపారు. మండలంలోని కొండకావూరు ఆర్‌బీకేలో ఈ-పంట నమోదును శనివారం ఆయన పరిశీలించారు. ఈ-పంట నమోదు వలన కలిగే ఉపయోగాలను రైతులకు వివరించారు. రైతులు తాము పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు విక్రయించుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. ఉచితంగా పంటల బీమా కల్పించడంతో పాటు ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంటకు నష్టం వాటిల్లితే ప్రభుత్వ సాయం పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు పి.మస్తానమ్మ, మండల వ్యవసాయ సహాయకుడు నరేంద్రబాబు, గ్రామ వ్యవసాయ సహాయకుడు శ్రీకాంత్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడా పోటీలు

వినుకొండ టౌన్: నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వాలీబాల్ క్రీడా పోటీలు, ఎంపికలను వినుకొండ పట్టణ శివారులోని లయోలా ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బి.అనురాధ, కె.వి. రమణబాబులు శనివారం తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో అండర్- 14, 17 విభాగాలలో నిర్వహిస్తుండగా, అండర్-14 విభాగంలో పాల్గొనే విద్యార్థులు 2010 జనవరి 1 తరువాత జన్మించిన వారై ఉండాలని, అండర్-17 పాల్గొనే విద్యార్థులు 2007 జనవరి 1 తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. ఇందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద నుంచి పొంది, ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు.

పాపం అచ్చమ్మ


కరెన్సీ నోట్లతో అచ్చమ్మ

రొంపిచర్ల: పాపం ఆ వృద్ధురాలి అమాయకత్వం, తెలియనితనంతో రూ.80 వేలు వృథా చేసుకున్న సంఘటన మండలంలోని కొనకంచివారిపాలెం గ్రామంలో శనివారం వెలుగు చూసింది ఆ గ్రామానికి చెందిన అచ్చమ్మ 10-15 సంవత్సరాలుగా శ్రమటోర్చి రూ.80 వేలు కూడబెట్టుకుంది. కాయకష్టం చేసి సంపాదించిన కరెన్సీ నోట్లను జాగ్రత్తగా దాచిపెట్టుకోవటం తెలిసింది గానీ వాటిని ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలో, కరెన్సీని ఎలా చెలామణి చేసుకోవాలో కూడా తెలియని అమాయకురాలు పూర్తిగా నష్టపోయింది. కేంద్ర ప్రభుత్వం గతంలో 500, 1000 రూపాయల నోట్లను రద్దు చేసింది. ఆ విషయం ఆ వృద్ధురాలికి తెలియదు. ఇటీవల తిరిగి రూ.2000 నోట్ల చెలామణిని కూడా నిలుపుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. శనివారం గ్రామంలో కొందరు పెద్ద కరెన్సీనోట్లు చెల్లడం లేదని, వాటిని చెలామణి చేసుకునేందుకు శనివారం ఆఖరి రోజు అని అనుకోవడం విని ఆ వృద్ధమహిళ తన వద్ద ఉన్న కరెన్సీ నోట్లను ఆ గ్రామ సర్పంచ్ దగ్గరకు తీసుకురావటంతో విషయం వెలుగు చూసింది.